01ATP02F_01ATP02F.qxd 02-11-2025 PM 11:23 Page 1




# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 03 నవంబర్ 2025 పేజీలు : 04


# ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**పాలకమండలి చైర్మన్ వైసీ చంద్రశేఖర్**




వైసీ చంద్రశేఖర్

**హిందూపురం నవంబర్ 2 ప్రభాతవార్త**

వ్యాస రాయల వారిచే ప్రతిష్టించబడిన ప్రతిష్టాత్మకరమైన హిందూపురంలోని సూగూరు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ను ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేయనున్నట్లు పాలకమండలి నూతన చైర్మన్ వైసీ చంద్రశేఖర్ వెల్లడించారు. సోమవారం పాలకమండలి ప్రమాణ స్వీకారం జరగనున్న నేపథ్యంలో ఆయన ప్రత్యేకంగా ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ శతాబ్దాల చరిత కలిగిన ఈ దేవాలయం ఎంతో మహత్తరమైనదని పేర్కొన్నారు. ఈ ఆలయంలో మూలవిరాట్ రామభక్త హనుమాన్ కు తొలి పూజలు నిర్వహించి తమ కార్యక్రమం ప్రారంభిస్తే అనుకున్నది నెరవేరుతుందన్న అచంచల విశ్వాసం ప్రజల్లో ఉందని గుర్తు చేశారు. ఆలయ మైదానం లో రాయలసీమలోనే 45 అడుగుల అత్యంత ఎత్తైన ఏకశిలా అభయాంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించగా విగ్రహ నిర్మాణం పూర్తయి సోమవారం ప్రతిష్టాపనకు భూమి పూజ చేయనున్నట్లు వివరించారు. విగ్రహం ఏర్పాటు పనులు ఓవైపు, ప్రహరీ గోడ నిర్మాణ పనులు మరోవైపు ఏకకాలంలో చేపడుతుండడం హర్షనీయం. ఎంతో వ్యయ ప్రయాసల నోర్చి రెండేళ్లుగా ఈ బృహత్ ప్రాజెక్టు కోసం వైసీ చంద్రశేఖర్ చేస్తున్న తీవ్ర కృషిపై భక్తుల్లో ప్రశంసలు వస్తున్నాయి. ఈ విశిష్ట సేవకు ప్రతిఫలంగా అన్నట్టు రాష్ట్ర దేవాదాయ శాఖ నిర్వహణలోని పాలకమండలి చైర్మన్ పదవి కూడా చంద్రశేఖర్ ను వరించింది. ఏకశిలా భారీ ఆంజనేయ స్వామి విగ్రహం పరిసరాల్లో సుందరమైన ప్రాంగణాన్ని పచ్చటి ప్రాంగణం, పూల మొక్కలతో రూపొందిస్తామని తెలిపారు. అంతేకాకుండా బెంగళూరు ప్రధాన రహదారికి పక్కన ఉన్న ఈ ఆలయ ప్రదేశం ప్రారంభంలో ప్రత్యేక ప్రవేశ ద్వారాన్ని ఆర్చ్ తో నిర్మించనున్నట్టు చెప్పారు. ఇదిలా ఉండగా ఆంజనేయస్వామి ఆలయం పరిసరాలను విస్తరించేందుకు శాస్త్రాలు పద్ధతులను అనుసరించి ముందుకు పోతామని అన్నారు. భగవంతుడు తనకు కలలో దర్శనమిచ్చి ఏకశిలా భారీ హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు ప్రేరణ ఇచ్చినందునే ఆ ధైర్యంతో తాను ఇంత భారీ ప్రాజెక్టుకు సంకల్పం తీసుకున్నానని వివరించారు. దీనికి తన కుటుంబ సభ్యులు, తన మిత్రులు, హిందూపురం భక్తాదులు సహకారం అందిస్తున్నారని అన్నారు.

# అందరి కళ్ళు నీలకంఠాపురం పైనే






- ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కు రెండు ఎకరాల స్థలం దానం చేసిన రఘువీరారెడ్డి
- నిర్వహణ బాధ్యత ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ దే
- నేడే హాస్పిటల్ శాంతా జయరాం నేత్రాలయం ప్రారంభోత్సవం
- ఫలించిన రఘువీరా ఆశలు

**అనంతపురం, నవంబర్ 2, (ప్రభాతవార్త బ్యూరో)**

సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీమంత్రి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎన్. రఘువీరారెడ్డి స్వగ్రామమైన నీలకంఠాపురం లో సోమవారం ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. హాస్పిటల్ నిర్మాణానికి మాజీ మంత్రి రఘువీరారెడ్డి రెండు ఎకరాల స్థలాన్ని విరాళంగా ఇవ్వడంతో పాటు హాస్పిటల్ కు అవసరమైన అధునాతన పరికరాలను కూడా సమకూర్చడం విశేషం. నీలకంఠాపురం శాంతా జయరాం నేత్రాలయం పేరుతో నిర్మించిన హాస్పిటల్ ను హైదరాబాదు లో ఎంతో గుర్తింపు ఉన్న ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్ యజమాన్యం పర్యవేక్షణలో నిర్వహిస్తుండడం మరో విశేషం. నవంబర్ మూడో తేదీన ప్రారంభమయ్యే ఈ హాస్పిటల్లో పెద్దపెద్ద నగరాల్లో ఏవిధంగా అధునాతన యంత్రాలు, సౌకర్యాలు సమకూర్చారో అదేవిధంగా నీలకంఠాపురం ఆసుపత్రిలో సమకూర్చినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. నవంబర్ మూడో తేదీన ప్రారంభమయ్యే ఈ హాస్పిటల్ లో డిసెంబరు నుంచి కంటికి సంబంధించి అన్ని ఆపరేషన్లు ప్రారంభమవుతాయని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో అందరి కళ్ళు నీలకంఠాపురం ఆస్పత్రి ప్రారంభ వేడుకల పైనే ఉన్నాయి. మడకశిర ప్రాంతము లో పేద ప్రజలు ఎక్కువగా ఉండడంతో ఈ ఆస్పత్రి వారికి ఎంతో ఉపయోగపడుతుంది. మడకశిర ,పెనుగొండ హిందూపురం నియోజకవర్గం వారితో పాటు కర్ణాటక రాష్ట్రంలో మడకశిర చుట్టూ ఉన్న తుంకూర్ జిల్లా వాసులకు, మధుగిరి, చింతామణి తదితర ప్రాంతాల్లోని పేద మధ్యతు వర్గాలకు ఈ ఐ హాస్పిటల్లో ఎంతో ఉపయోగపడే అవకాశం కనిపిస్తుంది.. మాజీ మంత్రి రఘువీరారెడ్డి ముందుచూపుతోనే పుట్టిన ఊరు ప్రజలతోపాటు మడకశిర ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. ఇప్పటికే నీలకంఠాపురం గ్రామంలో గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ నిర్మించి ఆ ప్రాంతాన్ని పర్యాటక రంగం అభివృద్ధికి కృషి చేశారు. నీలకంఠాపురం గ్రామ అభివృద్ధితోపాటు ఆ గ్రామంలో ఆలయాలను నిర్మించి ప్రజల మన్నలను పొందుతున్నారు. ఎన్ రఘువీరారెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన విషయం ప్రజలకు తెలిసింది. రఘువీరారెడ్డి కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆ నియోజకవర్గ గ్రూపు రేఖలే మార్చారు. ఇప్పటికీ ఆ ప్రాంతవాసులు రఘువీరారెడ్డిని తలుసుకుంటు ఉంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉన్నప్పుడు హంద్రీ నీవా కోసం ఎంతో కృషి చేశారు. ఆ తర్వాత కిరణ్ కుమార్ రెడ్డి సీఎం గా ఉన్నప్పుడు రఘువీరారెడ్డి కీలక మంత్రిగా ఉన్నారు. అప్పట్లో అనంతపురం ఎంపీగా ఉన్న అనంత వెంకట్రామిరెడ్డి తో కలిసి రఘువీరారెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో పాటు హంద్రీనీవా సుజల స్రవంతి పథకం పనులు వేగంగా నడిచేందుకు నిధులు భారీగా తెచ్చారు. ఆ పథకం కింద శ్రీశైలం జలాశయం లోతట్టు ప్రాంతం మాల్యాల ఎత్తిపోతల పథకం నుంచి కర్నూలు జిల్లా పత్తికొండ మీదుగా అనంతపురం జిల్లా జీడిపల్లి రిజర్వాయర్కు నీరు తీసుకొచ్చే విషయంలో మంత్రి రఘువీరా, అనంత వెంకట్రామిరెడ్డి, తదితరు నాయకులు హంద్రీ నీవా కాలవ వెంట పాదయాత్ర చేసి అప్పట్లో జిల్లాకు నీళ్ల తీసుకొచ్చి ప్రజలను ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. కాంగ్రెస్, టిడిపి హయాంలో హంద్రీ నీవా అభివృద్ధి పనులు జరిగినప్పటికీ జిల్లాలోకి కృష్ణా జలాలు రావడం కాంగ్రెస్ హయాంలోనే అని చెప్పవచ్చు. కంటి చూపుతో సతమతమవుతున్న పేదవారికి ఉచితంగా, స్తోమత ఉన్నవారికి డబ్బు రూపంలో ఇద్దరికీ సమాంతరంగా వైద్య చికిత్సలు అందించి కంటి చూపు సమస్య తొలగించేందుకు మాజీ మంత్రి రఘు వీరారెడ్డి చేసిన భగీరథ ప్రయత్నమే ఇది. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాల్లో ఇప్పటివరకు ఎల్వి ప్రసాద్ సంస్థ ఆధ్వర్యంలో 24 కేంద్రాలు ఏర్పడ్డాయి. మాజీ మంత్రి రఘువీరారెడ్డి వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో నీలకంఠాపురంలో 25వ కేంద్రముగా ఏర్పాటు కానుంది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# ఒకే చోట జ్యోతిర్లింగాల దర్శనం ప్రతి ఒక్కరి పుణ్యఫలం



ద్వాదశ జ్యోతిర్లింగాలు దర్శించుకొన్న మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి, నవంబరు 2 ప్రభాతవార్త**

దేశంలో ఉన్న 12 జ్యోతిర్లింగాలను ఒకే చోట దర్శించుకోవడం పుణ్యఫలమని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఈశ్వరియ బ్రహ్మకుమారి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాదుషా జ్యోతిర్లింగాలను ఆమె దర్శించుకున్నారు. మండల కేంద్రంలోని అంభ భవాని దేవాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన జ్యోతిర్లింగాలను ఆమె ప్రారంభించారు. జ్యోతి ప్రజ్ఞాన గావించి పూజ నిర్వహించారు. వాటిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రత్యేకత గూర్చి బ్రహ్మకుమారి పెనుగొండ నియోజకవర్గం ప్రధాన సంచాలకులు ప్రభావతి మంత్రికి వివరిం చారు. మంత్రితోపాటు మండల టిడిపి నాయకులు జ్యోతిర్లింగం దర్శించుకు న్నారు. జ్యోతిర్లింగాలను ఏర్పాటు చేసిన బ్రహ్మకు మారి కుటుంబ సభ్యులకు మంత్రి సవితమ్మ కృతజ్ఞతలు తెలిపారు. అంబా భవాని దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు. ఈ సందర్భంగా మంత్రికి బ్రహ్మకుమారి సభ్యులు మొమెంటును అందజేశారు. నిర్వహించారు కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేశులు, హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, మాజీ కన్వీనర్ సిద్ధ లింగప్ప, నాయకులు రామకృష్ణ, ఆకుల రమణ, పట్టణ కన్వీనర్ వడ్డే సురేష్, రమణ, తుమకుంట బాలు, హేమంత్, మద్దిలేటి, అశోక్, డీలర్ రమేష్, శివశంకరప్ప, నరసింహామూర్తి, నిమ్మకాయల ప్రసాద్, పెయింటర్ రామాంజనేయులు, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రెండు కుటుంబాలకు రూ.10లక్షల ప్రమాద బీమా

- ఆపదలో ఉన్న వారికి అండగా కూటమి ప్రభుత్వం
- ప్రమాద బీమా ఉత్తర్వులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ కాలవ



ప్రమాద బీమా ఉత్తరాలను లబ్ధిదారులకు అందజేస్తున్న కాలవ

**రాయదుర్గం రూరల్ నవంబర్ 2 ప్రభాతవార్త**

పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు తెలుగుదేశం పార్టీ సభ్యుల కుటుంబాలకు ప్రమాద బీమా కింద మంజూరైన రూ.ఐదు లక్షలు నేరుగా ఆ కుటుంబ సభ్యుల అకౌంట్లో పార్టీ జమ చేయించిందన్నారు. రాయదుర్గంలోని తన స్వగ్రామంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు బీమా మంజూరు ఉత్తరాలను అందజేశారు.

పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి వంద రూపాయల ప్రమాద బీమా ప్రీమియంను పార్టీనే చెల్లించడం జరుగుతోందన్నారు. డి హీరేహాల్ మండలం కుడ్లూరు గ్రామానికి చెందిన లక్ష్మన్న ఓ ప్రమాదంలో మరణించారన్నారు. దాంతో ఆయన కుటుంబం తీవ్ర ఇబ్బం దులను ఎదుర్కొంటుందన్నారు. అదే మండలానికి చెందిన నవీన్ కుమార్ అనే మరో సభ్యుడి మరణంతో ఆ కుటుంబం కూడా ఆర్థికసమస్యలతో సతమతమవుతోందన్నారు. లక్ష్మన్న భార్య లక్ష్మీనారాయణమ్మకు, రూ.5లక్షలు, నవీన్ కుమార్ తరపున లావణ్యకు రూ.5లక్షలు ప్రమాద బీమా మంజూరు అయిందన్నారు. ఇరువురి మరణం పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. కష్టకాలంలో ఆత్మస్థైర్యంతో ఆ కుటుంబాలు నిలబడటానికి ఈమొత్తం ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం కష్టపడ్డ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు

- వైఎస్సార్‌సీపీ నేతలపట్ల చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది
- రాబోవు రోజుల్లో ప్రజాకోర్టులో టీడీపీ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు
- విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ధ్వజం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, నవంబర్ 2 ప్రభాతవార్త**

తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ శనివారం రోజు కాశీబుగ్గ వెంకటేశ్వ రస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో భక్తుల మరణంను నుంచి ప్రజల దృష్టికి మరల్చుడానికిగాను డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా చంద్రబాబు ప్రభుత్వం ఆదివారం తెల్లవారుజామున మాజీ మంత్రి జోగి రమేష్‌ను ఉన్నఫలంగా అరెస్టు చేసిందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ధ్వజమెత్తారు. పట్టణంలోని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన జోగి రమేష్ అరెస్టును తీవ్రంగా ఖండించారు. వై.విశ్వే శ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రతిపక్ష వైఎస్సా ర్‌సీపీ పట్ల పూర్తిగా కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. కల్తీ మద్యం తయారీలో ఈ ప్రభుత్వానికి చాలా చెడ్డపేరు వచ్చిందని తెలుగుదేశం పార్టీకు చెందిన వారు కల్తీ మద్యం తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాట మా డుతూ రాష్ట్ర ఖజానాకు చేరాల్సిన మద్యం ఆదాయాన్ని దోచుకున్నారన్నారు. దీని నుంచి బయటపడటానికి దొంగే దొంగ దొంగ అనట్టు జోగి రమేష్ పేరును చెప్పించి అరెస్టు చేయడం ద్వారా కల్తీ మద్యం మరకను వైఎస్సార్‌సీపీకు కూడా అంటగట్టాలని కుట్ర చేసిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పటినుండి కక్ష,కుట్రలు అధికమయ్యాయని అయితే జయచం ద్రారెడ్డిను ఇప్పటి వరకు అరెస్టు చేయలేదన్నారు. పైగా జనార్ధ న్‌రావుపై ఒత్తిడి చేయించి తప్పుడు స్టేట్‌మెంట్ తీసుకొని జోగి రమేష్‌ను ఇరికించార న్నారు. తనకు కల్తీ మద్యం తయారీకు ఎలాంటి సంబంధం లేదని తాను ఎలాంటి పరీక్షకైనా సిద్ధమని, దుర్గ గుడిలో ప్రమాణంకు సిద్ధమని జోగి రమేష్ ఇదివరకే చెప్పారన్నారు. అయితే ప్రభుత్వం నిసిగ్గుగా, దుర్మా ర్గంగా వ్యవహరించి అరెస్టు చేసిందని వాపోయారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రాబోవు రోజు ల్లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాకోర్టులో శిక్ష అనుభవించక తప్పదని వై.విశ్వే శ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సి.పి.వీరన్న, పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, మండల సమ న్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆమిద్యాల రాజేష్, నాయకులు చిన్నముష్టూరు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# నేడు నీలకంఠాపురంలో ఎల్‌విప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రారంభం

**కంటి చూపుతో ఇబ్బంది పడుతున్న ప్రజల కంటి వైద్యసేవల కోసం**



ఆసుపత్రి పనులను పర్యవేక్షిస్తున్న రఘువీరారెడ్డి




అందరిని ఆహ్వానిస్తున్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

**మడకశిర నవంబర్ 02 ప్రభాతవార్త;**

మారుమూల ప్రాంతంలో కంటి చూపుతో సతమతమవుతున్న ఐదు లక్షల మందికి ఆశ్రయం కల్పించేందుకు ఎల్‌వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆసుపత్రి వారు ముందుకు రావడంతో మాజీ మంత్రి సిడబ్ల్యూసి మెంబర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి వారి కటుంబ సభ్యుల సహకారంతో ఎల్‌వి.ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ నీలకంఠాపురం డాక్టర్ శాంత మరియు డాక్టర్ జయరాంల నేత్ర వైద్య కేంద్రం నేడు ప్రారంభవముతోందని ప్రతి ఒక్కరు ప్రారంభోవత్సవ కార్యక్రమానికి రావాలని అవసరం ఉన్నవారు వైద్య సేవలు పొందవచ్చునని ఈ సందర్భంగా రఘువీరారెడ్డి తెలియజేశారు. ఇప్పటి వరకు ఎల్‌వి.ప్రసాద్ ఆధ్వర్యంలో 24 ఆసుపత్రులను ప్రారంభించి వైద్య సేవలు అందిస్తున్నారని 25వ కంటి ఆసుపత్రి మడకశిర నియోజకవర్గంలోని నీలకంఠాపురంలో నేడు ప్రారంభమవడం గర్వకారణంగా ఉందని ఈ ఆసుపత్రి ఎంతో మందికి ఉప యోగపడుతుందని రఘువీరారెడ్డి అన్నారు. ఎల్‌వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారు మొట్టమొదటిసారిగా 1986లో హైదరాబాద్ లో ప్రారంభించారని అప్పటి నుండి వారి సేవలను కొనసాగిస్తూ అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రపంచ స్థాయి సమగ్ర కంటి ఆరోగ్య వైద సేవల కోసం నీలకంఠాపురంలో నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఒకప్పుడు కంటి వైద్య చికిత్సల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు 2022లో నీలకంఠాపురంలో నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ద్వారా కంటి వైద్య సేవలు అందిస్తూ ఆపరేషన్ అవసరమైన వారికి హైదరాబాదుకు తరలించి చికిత్సలు అందించారు, నేడు ఆసుపత్రి ప్రారంభం అయిన క్షణం నుండి కంటికి సంబంధించిన సమగ్ర కంటి పరిశీలన, శుక్లానికి ఆధునిక శస్త్రచికిత్స, కార్నియల్ ఇన్ఫెక్షన్, గ్లాకోమా వైద్యం, మధుమేహ సంబంధిత రేటినోపతి, దృష్టి మాంధ్యత సేవలు అందిస్తామని ఎల్‌వి.ప్రసాద్ ఐ ఇని స్టిట్యూట్ అసోసియేట్ డైరెక్టర్ రాజశేఖర్ మరియు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి

# నేడు డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి



ఏపీఎస్పీ డీసీఎల్ సిఎండి శివశంకర్

**అనంతపురం కలెక్టరే ట్ నవంబర్ 2 ప్రభాతవార్త**

ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రతిసోమవారం డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్‌శివశంకర్‌లోతేటి ఆదివారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. సంస్థలో మొట్టమొదటిసారిగా డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తిరుపతి,చిత్తూరు,నెల్లూరు, వైయస్సార్‌కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేయడం ద్వారా తమ విద్యుత్ సమస్యలను నేరుగా సిఎండి దృష్టికి తీసుకువచ్చి, వాటిని పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనికోరారు. వినియోగదారులు మొబైల్ నంబరు: 9133331912కు చాట్ చేయడం ద్వారా కూడా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 02 ప్రభాతవార్త**

మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు...నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ..నేడు అనగా సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

03ATP02_03ATP02.qxd 02-11-2025 PM 11:35 Page 1



# రాచానపల్లిలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు




సిండికేట్ నగర్ లో వాల్మీకి విగ్రహాన్ని ఊరేగిస్తున్న వాల్మీకి సోదరులు

అనంతపురం రూరల్, నవంబర్ 02 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలోని వాల్మీకి కుటుంబాలు ఆదివా రం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, పంచా యతీలోని ఎన్ ఆర్ కాలనీ నుంచి సిండికేట్ నగర్, రాచా నపల్లి వీధులలో వాల్మీకి విగ్ర హాన్ని ఊరేగించి వాల్మీకి మహ ర్షి జీవిత చరిత్రను వివరించారు. ఊరేగింపు రాచానపల్లిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో పంచాయతీలో గల వాల్మీకి కుటుంబ సభ్యులం దరూ పాల్గొన్నారు.

# రుద్రంపేటలో మెడికల్ కాలేజీ ప్రైవేటుపరం కు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

## -ఎంపీటీసీ మహబూబ్ బీ



రుద్రంపేట లో సంతకాల సేకరిస్తున్న దృశ్యం.

అనంతపురంరూరల్, నవంబర్ 02 ప్రభాతవార్త :
కూటమి ప్రభుత్వం రాష్ట్రం లోని పేద ప్రజలకు, అదేవిధ ంగా వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు వైద్యం, వైద్య విద్యను దూరం చేయడానికి సిద్ధ మవుతుందని రుద్రంపేట ఎంపీ టీసీ మహబూబ్,బీ, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్ వలి పేర్కొన్నారు. అనం త రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీలో ఆదివారం వైయ స్సార్సీపి జిల్లాఅధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీ టీసీ మహ బూబ్ బీ ఆధ్వర్యంలో కోటిసంతకాలప్రజ ఉద్యమము కార్యక్రమం నిర్వ హించి, ఎంపీటీసీ పరిధిలోని ఇంటింటికి పోయి ప్రజలతో మెడికల్ కాలే జీలు ప్రైవేటుపరంకు వ్యతిరేకంగా సం తకాలు చేయించారు. ఈ కార్యక్ర మంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి, కాజా, నాగరాజు, షేక్షావలి, షాషా వలి, నాగమణి, ఆరిఫా, పాల్గొన్నారు.

# కోరమండల్ కంపెనీకి, అవంతి వేర్ గోడౌన్ కి తాకిదులు జారీ చేశాం

## ఏ డి ఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్.

అనంతపురం రూరల్, నవంబర్ 02 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం పాపం పేటలో గల ఎన్ ఆర్ ఫర్టిలైజర్స్ దుకాణం లో సీజ్ చేసిన 6 టన్నుల కాంప్లెక్స్ ఎరువు కు సంబంధించిన ఎటువంటి బిల్లులు లేకుండా 3 ఆటోల లో పంపడం పై కోరమాండల్ కంపెనీకి, కోరమాండల్ కంపెనీ కిచెందినఎరువులనునిర్వహణ బాధ్యత చేపట్టుతున్న అవంతి వేర్ వీరుహౌసింగ్ వారికి తాకిదులు జారీ చేయడం జరిగాయని,ఈ తారీదులకు పై వారు మూడు రోజుల లో ఆ కంపెనీకి సంబంధించిన వివరణ సమర్పించాలసి ఉందని లేనియెడల, కంపెనీపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీఖాన్ తెలిపారు.

# శ్రీ హజరత్ సయ్యద్ షావలి బీబి మరియంబీల గంధంవేడుకలు

బుక్కరాయసముద్రం, నవంబర్ 2 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వెలసి హిందూ,ముస్లిం ఐక్యతకు ప్రత్యేకంగ నిలిచిన దైవ స్వరూపులు శ్రీ హజరత్ సయ్యద్ షా వలి బీబి మరియంబీల పవిత్ర గంధం కార్యక్రమాన్ని నేడు సోమవారం నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ ప్రెసిడెంట్ నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లడుతూ దాదాపు 100 సంవత్సరాల పైబడిన చరిత్ర కలిగిన ఈ దర్గాలో ఉన్న దైవ స్వరూపులు కోరిన కోర్కెలు తీరుస్తూ కొంగు బంగారంలా విరాజిల్లుతున్నారు.ఎవరైతే స్వచ్ఛమైన మనసుతో వచ్చి ధర్మబద్ధంగా కుటుంబ సమస్యలు,ఉద్యోగం వివాహం, పిల్లలు తదితిరుల ఆరోగ్య సమస్యలను ఇక్కడ వేడుకుంటారో అల్లాహ్ ఆజ్ఞ మేరకు దైవ స్వరూపులు మజరత్ సయ్యద్ షా వలి బీబి మరియంబీలు నెరవేరుస్తారని ప్రజల నమ్మకం,సోమవారం సాయింత్రం 5 గంటలకు ఫకీర్ల డప్పుల వాయిద్యాలమద్య గంధంను పురవీదుల గుండా ఊరేగింపు నిర్వహించి దర్గా ప్రాంగణంకు చేరును.బనగానపల్లి సాహెబ్ ఆధ్వర్యంలో సలాం, ఫాతిహాఖానీ నిర్వహించబడును.అనంతరం భక్తాదులకు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రం నిర్వహించబడును ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలని దర్గా కమిటి సభ్యులు కోరారు.

# జిల్లా వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల సంఘం అధ్యక్షునిగా బాలమురళీకృష్ణ



నూతనంగా ఎంపికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, నవంబర్ 02 ప్రభాతవార్త:
అనంతపురం జిల్లా వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా అనంత రూరల్ మండలం వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల విస్తరణ అధికారిగా పనిచేసే బాల మురళీకృష్ణను జిల్లాలోని వివిధ మండలలోని పనిచేస్తున్న వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ఏకగ్రీవ ంగా ఎంపిక చేశారు. స్థానిక జిల్లా ఉద్యాన శాఖ అధికారి కార్యాలయం మూడో అంతస్తు ఉద్యాన శిక్షణా కేంద్రం లో అనంతపురం జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘము యొక్క జిల్లా కమిటీ ఎన్నికలు ఎలక్షన్ ఆఫీసర్ అయినా రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘము ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి నరసింహ, మరియు అశోక్ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం ఎన్నికలు సజావుగా జరిగాయి.

ఈ ఎన్నికల కోసం అహర్నిశలు కష్టపడిన రామన్న , ఆదినారాయణ మురళీకృష్ణ, గంగులప్ప,శ్రీనివాసరావు,రాము, శ్వేత సుజిత సంఘ సభ్యులం దరూ కలిసి వ్యవసాయ విస్తరణ అధికారుల స ంఘం జిల్లా ఎన్నికలను సజావుగా జరపడానికి సహకరించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలి యజేశారు. ఆదివారం జిల్లా వ్యవసాయ స్థానాధికారుల సంఘం అధ్యక్షుడిగా బాలమురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జి ఆదినారాయ ణ, కోశాధికారిగా శ్వేతా, సహఅధ్యక్షు లుగా యన్.ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్గా జోష్నా, సుజిత, దిలీప్ కుమార్, జాయింట్ సెక్రటరీగా మనోజ్ కుమార్, భరత్ రాజ్, భాగ్యశ్రీ, ఆర్గనైజి ంగ్ సెక్రటరీగా రామన్న, పబ్లిక్ సెక్రెట రీగా మణికంఠ కుమార్, మరియు ఈసీ మెంబర్లుగా ఎన్నుకోబడ్డారు. జిల్లా నూతన అధ్య క్షుగా ఎన్నిక కాబడిన బి మురళీకృష్ణ మరియు ఆదినారాయణ మాట్లాడుతూ ఇలాగే మనమందరం కలిసికట్టుగా అసోసియేషన్ను ముం దుకు తీసుకెళ్ళు టకు మీ సహాయ సహ కారాలు ఎల్లవే ళలా ఉండాలని అలాగే ఆరోగ్యంగా అందరిసపోర్ట్, తోఎన్ను కోబడిన ఎన్ను కోబడి నూతన సంఘ సభ్యులకు వ్యవసాయ అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# క్రీడాకారులకు లైవ్ స్క్రీన్ని ఏర్పాటు చేసిన జిల్లా డిఎస్డిఓ మంజుళ



ఇండోర్ స్టేడియంలో మ్యాచ్ను వీక్షిస్తున్న క్రీడాకారులు

అనంతపురం సిటీ, నవంబర్ 2 ప్రభాతవార్త
భారత్-సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న మహిళా క్రికెట్ ప్రపంచ కప్ పోటీలను వీక్షించేందుకు నగరంలోని ఇండోర్ స్టేడియంలో డిఎస్డిఓ ఆధ్వర్యంలో భారీ ఎల్ఇడి స్క్రీన్ను ఏర్పాటు చేశారు. మహిళల భారత జట్టు చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసుకుని ఫైనల్కు చేరడంతో క్రీడాకారులు వీక్షించేందుకు ప్రత్యేకంగా ఇండోర్ స్టేడియంలో శాప్ ఆదేశాల మేరకు ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఎన్నో ఆశలు, అంచనాలతో భారత మహిళా జట్టు ఫైనల్కు చేరుకోవడం దేశంలోని ప్రతి క్రీడాభిమాని గర్వించ దగ్గ విషయమని ఆమె కొనియాడారు. క్రీడాకారులు సౌలభ్యం కోసం ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఇడి స్క్రీన్ ద్వారా పెద్ద ఎత్తున క్రీడాకారులు అక్కడకు చేరుకుని మ్యాచ్ను వీక్షించారు.

# ఎన్పి కుంటలో వైకుంఠనాథుడు గుడి నిర్మాణ పనులు ప్రారంభం



గుడి నిర్మాణపు పనులు జరుగుతున్న దృశ్యం



స్వామివారి మూల విరాట్

నంబులపూలకుంట, నవంబర్ 1 ప్రభాతవార్త
మండల కేంద్రం నడింబోటు కొండ వద్ద శ్రీ వైకుంఠం నారాయణస్వామి సేవా ట్రస్ట్ వారు ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధులతో గుడి నిర్మాణ పనులు ప్రారంభించడం మండల ప్రజలు భక్తతు భక్తులు మండల కేంద్రం వైష్ణవ దేవుడు శ్రీ వైకుంఠ నారాయణస్వామి దేవాలయం నిర్మించడం మండలానికి చాలా మంచిదని తెలపడం జరిగింది. సోలార్ ప్రాజెక్ట్ సిబ్బందికి, కాంట్రాక్టులకి పంచాయతి రాజ్ సిబ్బందికి మండల ప్రజలకి శ్రీ వైకుంఠ నారాయణస్వామి వారి యొక్క దీవెనలు ఎల్లవేళల వాళ్ళకు కుటుంబ సభ్యులకి అందాలని శ్రీ వైకుంఠం నారాయణస్వామి సేవా ట్రస్టు సభ్యులు తెలియజేశారు.

# టిడిపిలో వసూల్ రాజా

## - ఇంటి పట్టాల పేరుతో పేదల నుంచి రూ 5 లక్షలు వసూలు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 2 ప్రభాతవార్త :
సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు సేవ చేయడమే నిజమైన రాజకీయం అన్న మూల సిద్ధాంతో అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన టిడిపిలో ఓడిసి పంచాయితీకి చెందిన ఒ నాయకుడు పైసా వసూల్ రాజాగా మారి పార్టీ మూల సిద్ధాంతానికి తూట్లు పొడుస్తున్నట్లు ఆ పార్టీ శ్రేణులు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి, అధికారం ఉన్నప్పుడే నాలుగు డబ్బులు వెనకేసుకోవాలనే నానుడిని నిజం చేస్తూ సదరు నాయకుడు అవసరం కోరి వచ్చిన ప్రతి ఒక్కరి వద్ద డబ్బులు దండుకున్నట్లు తెలిసింది. ఇంటిపట్టాలు, పోలీస్ స్టేషన్లో పంచాయితీలు, తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో రెకమెండేషన్లు వాటి తీవ్రతను బట్టి ఒ రేటు నిర్ణయించి ముక్కు పిండి లాక్కుని తన అక్రమాలకు తిరుగులేదని వ్యహరించినట్లు ప్రజలు బహిరంగంగా విమ్శలు చేస్తున్నారు. నాలుగువరసుల రహదారికి సమీపంలోని ప్రభుత్వం స్థలంలో తన అనుచరల చేత అగ్రనాయకుని భార్య పేరిట బోర్డు పెట్టించి వసూల్లకు పాల్పడినట్లు తెలిసింది. సదరు కాలనీకి ఆ మాతృమూర్తి పేరు పెడితే తన అక్రమాలు బయటపడవని, అగ్రనాయకునికి తెలిసినా పట్టించుకోడని గ్రహించి ఈ తతంగం నడిపినట్లు తెలిసింది. ఇంటి పట్టాల బూచి చూపించి పేదలే లక్ష్యం చేసుకుని ఒక్కొక్కరి వద్ద రూ 10 నుంచి రూ 20 వేలు దాకా తీసుకుని తీసుకన్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వసూలు చేసిన కొంత డబ్బుతో జేసిబి యంత్రాలతో కొంత మేర చదును చేయించి మిగతా మొత్తం వెనకేసుకుని గోకులం షెడ్డు నిర్మించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలా దాదాపు 40 మంది దగ్గర డబ్బులు వసూలు చేసి ఇప్పుడు తనకు ఏమీ తెలియదని అనుచరున్ని ముందుకు తోసినట్లు తెలిసింది. ఇందులో టిడిపి పార్టీకి ఎటువంటి సంబంధంలేని వారు, గత ప్రభుత్వంలో వాలంటీర్లుగా పనిచేసిన వారి కుటుంబ సభ్యులు ఉన్నట్లు తెలిసింది. వసూల్ రాజా ఇంటి పట్టాల పేరుతో పేదల నుంచి డబ్బులు వసూలు చేసిన విషయాన్ని గతంలో పనిచేసి పదవీవిరమణ పొందిన తహశీల్దార్ అగ్రనాయకునికి ఫిర్యాదు చేసినా అతనిలో మార్పురాకపోగా తన అవినీతి పరంపరకు అడ్డుకట్టు వేసేవారు లేరని మరింత రెచ్చిపోయి వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మండల టిడిపిలో పెద్దన్న పాత్ర పోషిస్తోన్న ఒ వ్యక్తి ద్వారా అగ్రనాయకునిపై వత్తడి తీసుకువచ్చి ఎలైగా ఇంటి పట్టాలు ఇప్పించి తన అవినీతిని కప్పిపుచ్చుకోవాలని చూస్తున్నట్లు విశ్వసనీయ సమాచారంగా ఉంది. అగ్రనాయకుడు మండల పర్యటనకు వచ్చిన ప్రతి సారీ పెద్దన్నను వెంట బెట్టుకొని ఆ కాలనీ విషయం ప్రస్తావించడం, అధికారులను వెంటబెట్టుని కాలనీని సందర్శించడం అంతా ఒక ఎత్తుగడ అని ఆ పార్టీ వర్గాలే విమర్శలు చేస్తున్నారు. టిడిపి పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కనీసం ఏ కార్యక్రమానికి కూడా హజరు కాలేదని గొత్తకు తెగలేసిన చొక్కా మాయనేలేదని.... పెద్దన్నపై బహిరంగంగా తీవ్ర విమర్శలు చేసిన వసూల్ రాజా ఇప్పుడు పెద్దన్నా నీవే దిక్కంటూ కాళ్లబేరానికి వచ్చినట్లు తెలిసింది. ఇతని వ్యవహారం అందితే జుట్టు లేదంటే కాల్లు అన్నట్లు వ్యవహరిసు_ంటాడని తెలిసింది. ఇలాంటి అక్రమార్కులకు సహకరిస్తే మరింత రెచ్చిపోయి పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడం ఖాయం. అగ్రనాయకత్వం వసూల్ రాజాను కట్టడి చేసి పార్టీ ప్రతిష్టను కాపాడాలని టిడిపి వర్గాలు కోరుకుంటున్నాయి.

# మైనార్టీ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం : ఆల్ మేవా సంఘం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త
రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మైనార్టీ ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా ) ప్రతినిధులు తెలిపారు. ఆదివారం ఉదయం కర్నూలు ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఆల్ రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఇంజనీర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి ఆయా జిల్లాల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆల్ మేవా సంఘం ఏర్పడి 25 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భముగా వార్షికోత్సవం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వివిధ జిల్లాలలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన భూమిక వహించిన సంఘాల ప్రతినిధులకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రతినిధులు ఫారుక్ అహ్మద్ ఫక్రుద్దీన్ జిలాన్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మైనార్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతోపాటు సమాజంలోని మైనార్టీలలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వపరంగా అవగాహన కల్పించడం ఆల్మేవ ఉద్దేశమని తెలిపారు. ప్రధానంగా అనంతపురం జిల్లా అధ్యక్షులు షేక్ షా వలి మాట్లాడుతూ అర్హులైన మైనార్టీ ఉద్యోగులందరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా అవకాశాలు కల్పించాలని, ఉద్యోగ అవకాశాలలో బీసీఈ క్యాటగిరి ద్వారా నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఉర్దూ అకాడమీ మైనార్టీ కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగుల సీనియార్టీని గుర్తించి వారికి శాశ్వత ప్రతిపాదికన ఉద్యోగస్తులుగా నియమిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆల్ మేవా సంఘం అధ్యక్షులు ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి అంజాద్, అసోసియేట్ ప్రెసిడె ంట్లు ఫక్రుద్దీన్, యూనిస్, కర్నూలు జిల్లా కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆయా జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ఆల్ మేవా నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

# ఆకట్టుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

నల్లమాడ నవంబర్ 02 ప్రభాతవార్త,
స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 199293 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థుల కలయిక ఆదివారం ఆకట్టుకుంది. తాము చదువుకున్న పాఠశాలలో 33 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఒకరినొకరు తమ మనోభావాలను ఆప్యాయంగా పంచుకున్నారు. సుదూర ప్రాంతాలలో స్థిరపడిన వారు సైతం పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమానికి రావడంతో పాఠశాల ఆవరణంలో పండగ వాతావరణం నెలకొంది. పూర్వ విద్యార్థులే కాకుండా వారి పిల్లలు, గురువులతో కలిసి రావడంతో పాఠశాల ఆవరణంలో పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో నీ ఆనాటి జ్ఞాపకాలను 33 సంవత్సరాల తర్వాత నెమరు వేసుకోవడం దేవుడు ఇచ్చిన వరమన్నారు. నేటి విద్యాభ్యాసం కృత్రిమంగా, యాంత్రికంగా మారిందని ఆవేదన చెందారు. విద్యార్థుల భవిష్యత్తు పాఠశాల, గురువులపైనే ఉండదని, ఆ బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ తమ విద్యను అందించిన పాఠశాలను మీ అందరి సహకారంతో పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహంతో పాటు, దివంగత పూర్వ వ్యాయామ ఉపాధ్యాయుడు నాగభూషణం ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సుభహాన్, అంజాద్ భాష,, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మూతపడిన ఏపీ పాడి పరిశ్రమ అభివృద్ధి డైరీ తలుపులు తెరిపించండి మహాప్రభో...



మూతపడిన ఏపీ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ డైరీ కేంద్రం

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 2 ప్రభాతవార్త
నియోజకవర్గ కేంద్రం కళ్యాణదుర్గం పట్టణం నందు గత కొన్నేళ్లుగా మూతపడిన ఆంధ్రప్రదేశ్ పాల డైరీ కేంద్రాన్ని తలుపులు తెరిపించాలని పాడి రైతులను ఆదుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు ప్రభుత్వ సంస్థ అయినప్పటికీ మూతపడటంతో పాడి రైతులు చేసేదేమీ లేక ప్రైవేటు సంస్థలపై ఆధారపడి ఆర కొర ఆదాయంతో కడు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు వివరాల్లోకెళితే నియోజకవర్గ కేంద్రం తోపాటు ఐదు మండల కేంద్రాలలో గతంలో ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సంస్థ ఆధ్వర్యంలో పాల డైరీ కేంద్రాలను నిర్వహించారు పాడి ఆవులు గేదెలు ద్వారా పాలను సేకరించి గ్రామాల నుంచి మండల కేంద్రాలకు ఆటోలలో తరలించేవారు మండల కేంద్రాల నుంచి డైరీ సంస్థకు చెందిన ట్యాంకర్ల ద్వారా నిజకవర్గ కేంద్రం కళ్యాణదుర్గంలోని ప్రధాన కార్యాలయానికి చేర్పించేవారు. ఇక్కడి నుంచి రాజధాని ప్రాంతానికి తరలించేవారు. ప్రతిరోజు వేలాది లీటర్ల పాలను ఉత్పత్తి చేస్తూ మంచి ఆదాయ వనరుగా ఉండేది ప్రభుత్వ రంగ సంస్థ అయినందువల్ల పాడి రైతులు మంచి ఆదాయాన్ని పొందేవారు రాను రాను కారణాలు ఏవైతే నేమి పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కేంద్రం తలుపులు మూసుకుంది వచ్చిన పాలకులు కూడా ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో కేంద్రం తలుపులు తెరుచుకోలేని స్థితిలో శిథిలావస్థకు చేరుకుంది నియోజకవర్గ పరిధిలో గ్రామాలలోని రైతులు పాడి పశువుల పెంపకం ద్వారా కుటుంబాలను పోషించుకుంటూ వచ్చేవారు చివరకు డైరీ మూతపడటంతో వారి అవస్థలు వర్ణనాతీతంగా మారాయి దిక్కుతోచని స్థితిలో ప్రైవేటు కంపెనీలకు చెందిన డైరీలపై ఆధారపడి జీవితాలను నెట్టుకొస్తున్నారు మరి కొంతమంది పాడి రైతులు తమ కన్నబిడ్డల్లాగా పెంచుకున్న పాడి ఆవులు గేదెలను అమ్ముకున్నారు. కంపెనీ లాభాలను దృష్టిలో పెట్టుకొని రైతులకు అరకొర ఆదాయాన్ని అందిస్తూ ఉండటం పాడి రైతుల ఆదాయాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి గత వైకాపా ప్రభుత్వంలో కూడా డైరీలను పట్టించుకోకపోవడంతో మండల కేంద్రం లలో పాల డైరీలతోపాటు కళ్యాణదుర్గంలోని పాల డైరీ కేంద్రం కూడా మూత పడిపోయింది అందులో పని చేస్తున్న సిబ్బంది కూడా ఉపాధి నిమిత్తం వేరే పనుల్లో నిమగ్నమయ్యారు కరువు కాటకాలతో సతమవుతున్న రైతాంగానికి మరియు ప్రజలకు పాడి పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలకు ఉన్న ఒక్క ఆదాయ వనరు కూడా లేకపోతే వారి జీవితాలు అగమ్యాగోచరంగా మారుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వంలోని పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాలశీతలీకరణ కేంద్రాలను తెరిపించినట్లయితే రైతుల బాధలను తగ్గించినట్లు అవుతుందని ప్రైవేటు కంపెనీల నుంచి వారిని బయటపడేసినట్లు ఉంటుందన్న అభిప్రాయం కూడా వ్యక్తం అవుతోంది సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి రైతులను ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఆ రైతులు ప్రజలు కోరుతున్నారు

04ATP02_04ATP02.qxd 02-11-2025 PM 11:24 Page 1



## అట్టహాసంగా వాల్మీకి జయంతి ముగింపు వేడుకలు


ముగింపు వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి ముగింపు వేడుకలు అనంతపురం నగరం రుద్రంపేట వాల్మీకి కమ్యూనిటీ హాల్‌లో వాల్మీకి ఉద్యోగసంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉదయం 10 గంటలకు మహర్షి వాల్మీకి చిత్రపటంకు పూజనిర్వహించి, తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు, 2023 ఏప్రిల్ నుండి 2025 అక్టోబర్ వరకు రిటైర్ అయిన వాల్మీకి ఉద్యోగులకు, ఇటీవల వివిధ డిపార్ట్మెంట్లలో నూతనంగా ఉద్యోగాలు పొందిన వారికి, అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్‌లో రాణిస్తున్న తేజస్విని కి సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమానికి వాల్మీకి బంధువులు కుటుంబ సభ్యులతో కావడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గంగాధర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్, నారాయణ స్వామి కోశాధికారి కృష్ణమూర్తి, వెంకటేష్, శివయ్య నరహరి, రమణ, శంకర్, ఆంజనేయులు, రవితేజ, రిటైర్డ్ ఎస్పీ నరహరి, రిటైర్డ్ దినివీ ఈశ్వర్, వెంకటేడులు సంగప్ప మొదలైన అనంతపురం జిల్లా ఉద్యోగులతో పాటుసత్యసాయి, కర్నూలు జిల్లా ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత ఉసిరి చెట్ల మొక్కల పంపిణీ కార్యక్రమం


పంపిణీకి సిద్ధం చేసిన తులసి మొక్కలు

అనంతపురం, నవంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

కార్తీక రెండవ సోమవారం పురస్కరించుకుని ఉదయం 10:30 గంటలకు స్థానిక శ్రీని వాస్‌నగర్ అనంతపూర్ శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో భక్తులకు ఉచితంగా ఉసిరి మొక్కల పంపిణీ చేయనున్నట్లు శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము తెలియజేశారు. ఈ సందర్భంగా మొక్కల దాత హనుమంతుకి శ్రీవారి సేవకుల తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు. దాదాపు 300 మొక్కలు ఇవ్వడం జరుగుతుంది, వచ్చిన భక్తాదులకు ఒక్కొక్కరికి ఒక్క మొక్క చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందే కోరారు.

## కల్లూరులో మురుగునీరు ఎక్కువై ప్రజలకు ఇబ్బందులు


కల్లూరులో దుర్వాసన, దోమల ఇబ్బందులకు కారణమైన మురుగు నీరు

గార్లదిన్నె, నవంబర్ 02ప్రభాత వార్త:

గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో విద్యా చైతన్య పాఠశాల వెనుక భాగంలో రోడ్డు పై మురుగునీరు ఎక్కువగా చేరి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. రోజులు తరబడి నిల్వ ఉండే మురుగు నీటితో దుర్వాసన వాహించడంతోపాటు దోమలు పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయనే ఆందోళన గ్రామస్తుల్లో వ్యక్తమవుతోంది. ఈ దారి నుండే చిన్న పిల్లల అంగన్వాడీ పాఠశాలకి వెళ్ళాలి.పాఠశాల వద్దే ఇలాంటి అస్వచ్ఛత ఉండడం ఆందోళనకరమని, ఇక్కడి చిన్నారులు, మహిళలు, వృద్ధులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని నివాసితులు తెలిపారు. వర్షం పడితే మురుగు నీరు మరింతగా వ్యాపించి రాకపోకలు కష్టసాధ్యమవుతున్నాయని తెలిపారు.ఈ పరిస్థితిని వెంటనే సరిచేసి కాలువల ద్వారా నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పంచాయతి అధికారులను కోరుతున్నారు.

## సబ్సిడీ పప్పుశెనగ విత్తనం ఇప్పుడు ఇస్తే ఏం లాభం...?

### మండలంలో సకాలంలో సాగు చేసిన రైతన్నలు


మండలంలో రైతులు సాగుచేసిన పప్పుశెనగ పంట

ఆత్మకూరు నవంబర్ 2 ప్రభాతవార్త

ఉపరితల ఆవర్తనం కారణంగా మండల వ్యాప్తంగా వర్షాలు కురిశాయి. దీంతో మండల పరిధిలోని పి.యాలేరు,ఆత్మకూరు,ముట్టాల గ్రామాల రైతులు సబ్సీడీ పప్పుశెనగ విత్తనం కోసం రైతు సేవా కేంద్రాల్లో పంపిణీ చేస్తారని ఎన్నో ఆశలతో ఎదురుచూసిన రైతులకు నిరాశే ఎదురైంది.పొల్లాల్లో పదును ఆరిపోతుందనే బెంగతో రైతన్నలు ఇతర జిల్లాల రైతుల నుంచి పప్పుశెనగ విత్తనాన్ని అధిక రేటుతో తెచ్చుకొని సకాలంలో మండలంలో 150 హెక్టార్లల్లో విత్తనాన్ని సాగుచేశారు.రైతులకు సరఫరా చేసే విత్తనాల పంపిణీలో ప్రభుత్వ అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించి, ముందుస్తు ప్రణాళిక లేక విత్తనంను సాగు చేసిన తర్వాత ఇప్పుడు ఇస్తే విత్తనం ఎవ్వరికి ఉపయోగమని మండల అన్నదాతలు వ్యవసాయాధికారులపై ఆగ్రహం వ్యక్తపరిచారు.సాగు పూర్తియైన ఇప్పుడు ఎందుకు,ఎవ్వరికి ఇస్తారని రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.సాగుచేసిన శెనగపంట తుఫాన్ వల్ల కొంత రోగాలతో కొంత పంట నష్టపోతున్న వ్యవసాయాధికారుల మాత్రం రైతులకు వ్యవసాయ సూచనలు మాత్రం అందించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పుడు ఇస్తున్న సబ్సీడీ విత్తనం నామ మాత్రం విత్తనం రైతులకు, ఎక్కువ భాగం అడ్డదారిలో ప్రవేట్ వ్యక్తుల చేతులోకి వేస్తుందనే ఆరోపణలు వస్తున్నాయి. విత్తనం అవసరం లేదని నష్టపోయిన పంటకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.రాబోవు కాలంలో అయిన సకాలంలో రైతులకు అవసరమైన విత్తనాన్ని అందిస్తారని మండల రైతున్నలు ఆశపడుతన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే


స్వామి వారి ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు నవంబర్ 2 ప్రభాతవార్త

కార్తీకమాసంలో పంపనూరు గ్రామంలో వెలసిన శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనాన్నికి వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు వస్తూంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు కల్గించకుండా చూడాలని ఆలయ సిబ్బందికి,పోలీసులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఆది వారం ఎమ్మెల్యే పరిటాల సునీత పంపనూరులో గల శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి, మంజునాథ్,పార్వతి అమ్మవారును దర్శించుకున్నారు.ముందగా ఆలయ సిబ్బంది,

అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో స్వామి వారిని దర్శించుటకు అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని వచ్చిన వారికి తగిన ఏర్పాట్లు చూడాలని, పోలీసులు ప్రత్యేక జాగ్రతలు,ఇతర మౌళిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.దేవాలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ధర్మవరపు బాలాజీ, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌరి,కన్వీనర్ శ్రీనివాసులు,మండల నాయకులు నాగేంద్ర,రాజారమేష్. బాలా నాయక్, అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ శ్యామ్ శ్రీనిత్ రెడ్డి

### - ఆదర్శ పాఠశాల విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత
### - అమరావతిలో జరగబోయే మాక్ అసెంబ్లీకి ఎంపికైన శ్రీనిత్ రెడ్డి


రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో శ్యామ్ శ్రీనిత్‌రెడ్డి

రాప్తాడు, నవంబర్ 2 ప్రభాతవార్త

అమరావతిలో జరగబోయే మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థి శ్యామ్ శ్రీనిత్ రెడ్డిని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అభినందించారు. రాప్తాడు మండలంలోని ఆదర్శ పాఠశాలలో భారత రాజ్యాంగం అంశంపై రాప్తాడు నియోజకవర్గ స్థాయిలో వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ఆరు మండలాల విద్యార్థులు పాల్గొనగా.. ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థులకు తిరిగి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో స్థానిక ఆదర్శ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి శ్యామ్ శ్రీనిత్ రెడ్డి మాక్ అసెంబ్లీకి ఎంపికయ్యారు. ఆదర్శ పాఠశాల విద్యార్థితో పాటు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ నెల 26న జరగబోయే మాక్ అసెంబ్లీలో కూడా ప్రతిభ చూపించి.. రాప్తాడు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకు రావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఉచిత నేత్ర పరీక్ష శిబిరం



ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న శిభిరం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురంలో ఎస్.ఎస్.బి.ఎన్ డిగ్రీ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, లయన్స్ క్లబ్, శంకర ఐ కేర్ ఆసుపత్రి సంయుక్తంగా ఉచిత నేత్ర పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే ఈ మహోన్నత కార్యక్రమం వృద్ధులు, ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలకు ఉచిత కన్సల్టేషన్, నేత్ర పరీక్షలు, కంటి సంరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా సాగింది. డా. ఎం. బాబా ఫ్రక్రుదిన్ గారి (యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్), భార్గవి (యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్) మార్గదర్శకత్వంలో ఎస్.ఎస్.బి.ఎన్ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు తమ అంకితభావం, క్రమశిక్షణను ప్రతిబింబిస్తూ అత్యుత్తమ సేవను అందించారు. ఉదయం మొదలుకొని వాలంటీర్లు రిజిస్ట్రేషన్ పనులు నిర్వహించారు. రోగులను మార్గనిర్దేశనం చేయడం, వృద్ధులకు సహాయం చేయడం, అలాగే తెలుగును అర్థం చేసుకోలేని వైద్యులకు అనువాద సహాయం అందించడం వంటి విభిన్న కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నారు. శిబిరం మొత్తం సేవా స్ఫూర్తి, మానవతా భావంతో నిండిపోయింది. వాలంటీర్లు వృద్ధులకు సహాయం చేస్తూ, వారికి ఆత్మీయంగా సాంత్వన చెప్పి, భోజనం పంపిణీ చేస్తూ స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పారు. శంకర ఐ కేర్ ఆసుపత్రి , లయన్స్ క్లబ్ ప్రతినిధులు మా విద్యార్థుల సేవా భావాన్ని అభినందించి, నేత్ర ఆరోగ్య ప్రాధాన్యతను వివరించారు. ఈ శిబిరం వందలాది పేద మరియు వృద్ధ పౌరులకు మేలు చేయడమే కాకుండా, మా వాలంటీర్లలో మానవతా భావాన్ని మరింత బలపరిచింది. "నాట్ మీ, బట్ యూ " అనే ఎన్.ఎస్.ఎస్ నినాదాన్ని ప్రతి బింబిస్తూ, ఈ కార్యక్రమం ద్వారా ఎస్.ఎస్.బి.ఎన్ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సమాజానికి సేవ చేయాలనే తపనను మళ్ళీ నిరూపించారు.

## దైవ భక్తిని పెంపొందించటమే కార్తీక వనబోజనాల విశిష్టత

### - మాడి వెంకటస్వామి తోటలో ఉసిరక వృక్షం, తులసి మాతకు ఆర్యవైశ్యుల పూజలు
### - కొత్తూరు రామ్మోహన్ అనురాధ కుటుంబ సభ్యుల కార్తీక వనబోజనాలు


ఉసిరి వృక్షానికి, తులసి మాతకు పూజలు చేస్తున్న దృశ్యం


కొత్తూరు రామ్మోహన్ అనురాధ కుటుంబ సభ్యుల కార్తీక వనబోజనాలు


క్రీడా పోటీలో గెలుపొందిన వారి వివరాలను వెల్లడిస్తున్న కే.నారాయణమూర్తి

పామిడి, నవంబర్ 02 ప్రభాతవార్త

దైవ భక్తిని పెంపొందిస్తూ ప్రకృతిని ఆశ్వాదిస్తూ బందుమిత్రులతో సంతోషంగా బోజనం చేయటమే కార్తీక వనబోజనాల విశిష్టత అని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.నారాయణమూర్తి పేర్కొన్నారు. పట్టణంలోని మాడి వెంకటస్వామి తోటలో ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొతూరు రామోహన్ అనురాధ కుటుంబ సభ్యులు ఆర్యవైశ్యులకు కార్తీక వనబోజనాలను అందించారు. వందేళ్ళ ఉసిరి వృక్షానికి, తులసి మాతకు పురోహితుని ద్వార పెద్దఎత్తున సంకల్ప పూజలు చేశారు. కార్తీక మాసం ద్వాదశి సందర్భంగా చెట్టు కింద ధాత్రి, దామోదర పూజలు, శివ అభిషేకం, దీఫారాధనలు చేపట్టారు. ఈసందర్భంగా కే.నారాయణమూర్తి మాట్లాడుతూ ఉసిరిక చెట్టు పూజలను హిందువులు పుణ్యప్రాధంగా భావిస్తారని తెలిపారు. కార్తీక మాసంలో శివుడికి, విష్ణువుకు ప్రత్యేక పూజలు చేస్తూ ఉసిరి చెట్టు కింద బోజనం చేయటం అత్యంత ముఖ్యమైనదని ఇది ఆధ్యాత్మికత, బౌతిక ప్రయోజనాలను అందిస్తుందన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం వారు క్రీడా పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఇదిలావుండగా ఇటీవల ఎన్నికైన ఆర్యవైశ్యసంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం పాలక మండలి సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆర్యశ్యులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర మాలలో ఉన్నప్పుడైనా నిజాలు మాట్లాడండి

### - అనంత కుటుంబంపై అసత్య ప్రచారాలు తగదు
### - ఎమ్మెల్యే దగ్గుపాటికి సూచించిన మల్లెమీద నరసింహులు


మాట్లాడుతున్న వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు

అనంతపురం సిటీ, నవంబర్ 2 ప్రభాతవార్త

పవిత్ర అయ్యప్పస్వామి మాలలో ఉన్నప్పుడైనా నిజాలు మాట్లాడాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మల్లె మీద నరసింహులు సూచించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పదే పదే అసత్య ప్రచారాలతోనే కాలం గడుపుతున్నారే తప్పా నగరాభివృద్ధికి ఏ మాత్రం నిధులు తీసుకురాలేక పోతున్నారని విమర్శించారు. నగరంలోని హమాలీ కాలనీలో భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఎమ్మెల్యే భూమి పూజ చేసిన కార్యక్రమం నిధులు కూడా నగర పాలక సంస్థవేనని, 16 నెలల కాలంలో అభివృద్ధికి నిధులు తీసుకురాక పోగా నగర పాలక సంస్థ నిధులతో చేపడుతున్న భూమి పూజ పనులకు వెళ్తూ వైసిపి ప్రభుత్వంపైన మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పైన విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కుటుంబానికి 450 ఎకరాల భూములు ఉన్నాయంటూ అవగాహన లేని మాటలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడారని పేర్కొన్నారు. 40 ఏళ్లకుపైగా అనంత వెంకటరామిరెడ్డి కుటుంబం రాజకీయాల్లో కొనసాగుతూ అవినీతి మచ్చలేని కుటుంబంగా జిల్లాలో గుర్తింపు పొందిందన్నారు. నీలా వ్యాపారాలు చేయలేదని కేవలం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవలోనే నిస్వార్థంగా గడుపుతున్నారని పేర్కొన్నారు. ఏవో లాటరీ నెంబర్లు చెప్పినట్లు ఏ పొలమో, ఎక్కడి భూములో చెప్పకుండా సర్వే నెంబర్లు చెప్పడం ఆయనకున్న అవగాహన లేమికి నిదర్శనమన్నారు. అదే విధంగా మద్యం వ్యాపారంపై మాట్లాడే అర్హత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు లేదన్నారు. నగరంలో 36 మద్యం దుకాణాలు ఉంటే అందులో 26 మద్యం దుకాణాలు నీవి కావా అని ఆయన ప్రశ్నించారు. మెడికల్ కళాశాలలపై అవగాహన లేదని, వైసిపి హయాంలోనే 17 కళాశాలల పనులు ప్రారంభమై ఆరు కళాశాలలు పూర్తి అయ్యాయని గుర్తించాలన్నారు. ఆరోగ్య శ్రీ సేవలు సరిగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీఎం దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు వైద్య సేవలు అందేలా చూడాలని ఆయన సూచించారు. ఇప్పటికైనా అసత్యం ప్రచారాలు మానుకుని నగరాభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్‌భూషణ్, నగరాధ్యక్షులు పసలూరు ఓబుళేసు, ఎస్సీ సెల్ నేతలు తలారి వెంకటేష్, సాకే అశోక్‌కుమార్, రఘునందన్, శోభరాణి, అంజని, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వి లవ్ రీడింగ్


వి లవ్ రీడింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సనల్ ఇంచార్జ్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆదివారం ఉదయం 10 గంటలకు వి లవ్ రీడింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీరాములు, డాక్టర్ అంకే రామలింగయ్య గారు, రిటైర్డ్ ఎక్సేంజ్ డిస్‌పి హరి, మహేష్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పించి పుస్తక విశ్లేషణ చేసి వీరిలో జ్ఞాపక శక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రెరియన్ పి. కమ్మన్న, సహాయ గ్రంథాలయాధికారి డి.గోవిందు, ముత్యాలమ్మ, ఉజ్జనేస్వరి, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కప్ గెలవాలని ప్రత్యేక పూజలు చేసిన టిడిపి నేతలు


అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న నాయకులు

ఆత్మకూరు, నవంబర్ 2 ప్రభాతవార్త

ప్రపంచ క్రికెట్ మహిళా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించాలని ఆదివారం మండలంలో గల కన్యకా పరమేశ్వరాలయంలో నియోజక వర్గ వాల్మీకీ సాధికారత కమిటీ అధ్యక్షుడు కందుల ఓబుళపతి, దుబ్బ రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకొని తీర్థప్రసాదం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అక్కులన్న, ఆదెప్ప, మంగల ఆనంద్,నరసింహులు ,పి.యాలేరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెంచురీతో చెలరేగిన పాండిచ్చేరి క్యాప్టన్ మెయాన్ కంగయాన్

### - శుభారంభం చేసిన పాండిచ్చేరి జట్టు


పాండిచ్చేరి-ఆంధ్ర జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్



సెంచురీ సాధించిన పాండిచ్చేరి క్యాప్టెన్ మెయాన్ కంగయాన్

అనంతపురం సిటీ, నవంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా జరుగుతున్న కల్నల్ సికె.నాయుడు ట్రోఫీ మ్యాచ్‌లో తొలి రోజు పాండిచ్చేరి జట్టు కెప్టెన్ 131 పరుగులు సాధించి నాట్ ఔట్‌గా నిలవడంతో పాండిచ్చేరి జట్టు 268/4 వికెట్లతో శుభారంభం చేసింది. కల్నల్ సికె.నాయుడు ట్రోఫీ మ్యాచ్‌లలో భాగంగా తొలిరోజు ఆంధ్రక్రికెట్ అసోషియేషన్ క్రికెట్ అసోషియేషన్ ఆఫ్ పాండిచ్చేరి మధ్య ఆదివారం ప్రారంభం కాగా పాండిచ్చేరి జట్టు బ్యాటింగ్‌ను ప్రారంభించింది. తొలిరోజు ఆ జట్టు క్యాప్టెన్ మెయాన్ కంగయాన్ 256 బాల్స్ ఆడి 21 ఫోర్లతో 131 పరుగులు సాధించి నాటౌట్‌గా నిలిచాడు. అదే విధంగా పృథ్వి రంజన్ కన్న 29 రన్నులతో కొనసాగుతుండగా నితిన్ ప్రణయ్ 26 పరుగులు సాధించారు. ఆంధ్రజట్టులో కమిల్ ఆదిత్యరెడ్డి, హేమంత్‌రెడ్డి, సుమిత్‌లు ఒక్కో వికెట్ సాధించారు. తొలిరోజు మ్యాచ్‌లను ఏడిసిఎ కార్యదర్శి భీమలింగారెడ్డి, జాయింట్ సెక్రెటరీ మురళీ కృష్ణ, ఏసిఎ అడ్మిన్ మేనేజర్ సాగర్ చౌదరి, కోశాధికారి షబ్బీర్ అహ్మద్‌లు పర్యవేక్షించారు.

## 4న జెవివి మండల స్థాయి చెకుముకి సంబరాలు

రాప్తాడు, నవంబర్ 2 ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక రాప్తాడు మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగు చెకుముకి సంబరాలు ఈనెల 4న మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్(గొల్లపల్లి)లో నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు, మండల బాధ్యులు సాకే భాస్కర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ జి.వెంకట నాయుడు హాజరవుతారని అన్నారు. 100 మంది విద్యార్థులకు ఒక టీం చొప్పున మండలంలోని ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, నాలుగు ప్రైవేట్ పాఠశాలల నుండి మొత్తం 18 టీంలు పాల్గొంటాయని, ప్రతి టీంలో 8, 9, 10తంగతికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఇందులో ఉంటారని వారు అన్నారు. శాస్త్రీయ దృక్పథం పట్ల విద్యార్థులలో ఆసక్తి కలిగించాలనే లక్ష్యంతో జెవివి పనిచేస్తుందని, అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా చెకుముకి సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.